


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

సోమవారం 01 డిసెంబర్ 2025 - పేజీలు 9


## ఎస్.ఎస్.ఎన్ కళాశాలలో బాలోత్సవం జిల్లా స్థాయి

# సాంస్కృతిక పోటీలు






నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ : పల్నాడు బాలోత్సవం ఆధ్వర్యంలో నరసరావుపేట ఎస్.ఎస్.ఎన్ కళాశాలలో జరుగుతున్న పల్నాడు బాలోత్సవం 3వ పిల్లల పండుగ జిల్లా స్థాయి అంతర పాఠశాలల సాంస్కృతిక కార్యక్రమాలు 2వ రోజైన ఆదివారం రెట్టింపు ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కోలాటం, లఘు నాటికలు, జాన పద నృత్యం-గ్రూపు, పాటలు, ప్రాజెక్ట్ పని, రంగ వల్లులు, బుర్రకథ కథ చెప్పడం, తెలుగు

వివరాలు 4లో...

## కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

– జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ : దిత్వా తుఫాన్ పై గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ 0863 2234014 ఏర్పాటు చేశామని జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా జిల్లాలోని ప్రజలకు, రైతులకు విజ్ఞప్తి చేసారు. ప్రస్తుతానికి ఇది కారైకాల్

వివరాలు 2లో...

## మీకోసం వెబ్ సైట్‌లో పి.జి.ఆర్.ఎస్ అర్జీలు



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** మీకోసం వెబ్ సైట్ లో పి.జి.ఆర్.ఎస్ అర్జీలు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో నేరుగా అందించవచ్చని, అదేవిధంగా అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను

2 లో..

## మమ్మలను ఈ ట్రాఫిక్ ఇబ్బందుల నుంచి

# కాపాడేవారు లేరా...!



బొల్లాపల్లి మేజర్ న్యూస్: బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో ట్రాఫిక్ తో చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు అంత పెద్ద రోడ్డు ఉన్నా సరే ఒక లారీ వస్తే ఇంకొక లారీ వెళ్లలేని పరిస్థితి గతంలో ఇలా చాలాసార్లు జరిగినప్పటికీ దీని మీద ఎన్ని సార్లు ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని తెలియజేసిన దానిమీద ఎలాంటి స్పందన కనిపించలేదు రోడ్లకు ఇరువైపులో ఉన్నటువంటి దుకాణదారులు దుకాణాలకు సంబంధించిన వస్తువులను వాళ్ళ దుకాణాల ముందు ఉంచటం అవి కొంచెం రోడ్డు మెదక్

2 లో..

## వెల్లటూరు అభివృద్ధే

# నా లక్ష్యం

– పిఎస్ శ్రీనివాసరావు



**బొల్లాపల్లి మేజర్ న్యూస్:** వినుకొండ నియోజకవర్గం లోని బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో పంచాయతీ సెక్రెటరీగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు వెల్లటూరు అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈ మధ్యకాలంలో వెల్లటూరులోని వీధులన్నీ చీకటిగా ఉంటూ విషసర్పాలు తిరుగుతున్న కనపడటం లేదు అని ప్రజల ఇబ్బంది పడుతున్న సమయంలో.. ఊరు మొత్తం విద్యుత్ కాంతులతో వీధులన్నీ కళకళలాడే విధంగా వీధి దీపాలు వేయించారు. అదేవిధంగా ఊరు చివరన ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ ను నిరుపయోగంగా ఉన్నదాని బాగు చేసి దానిని తడి చెత్త పొడి చెత్త వివిధ భాగాలుగా విభజించి డంపింగ్ యార్డ్ ఉపయోగపడే విధంగా ఊరు ప్రజల సద్వినియోగం చేసుకునే విధంగా తీర్చిదిద్దారు. అదే తరుణంలో సచివాలయం ముందు చిన్న చిన్న రాళ్ల ఉంటూ ప్రజల నడవడానికి ఇబ్బందికరంగా ఉండగా దాని ముందు మట్టితోలించి నీటుగా చేయించడం జరిగింది. ప్రతిరోజు చెత్త బండ్లు వీధి వీధి తిరగటం తడి చెత్త పొడి చెత్తలో స్వీకరించి డంపింగ్ యార్డ్ కు పంపటం జరుగుతుంది. వారంలో మూడుసార్లు ఊరు మొత్తం వీధులన్నీ బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ గ్రామ ప్రజల మన్నన పొందుతున్నారు. తన దిన చర్య ఉదయము ఆరు గంటలకే మొదలుపెట్టి సాయంత్రం తొమ్మిదింటి వరకు కూడా ఊరికి సంబంధించిన పనులే చేస్తూ ఊరి అభివృద్ధి కోసం పాటుపడుతూ ఉంటున్నాడని ప్రజలు అభినందిస్తున్నారు. అదేవిధంగా ప్రతి ఆదివారం బుధవారం రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను కోపించి శుభ్రపరచటం ఇలాంటి చేయిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు

2 లో

### జీతం పెండింగ్ లేకుండా చెల్లిస్తున్నారు




నా పేరు అంబటిపూడి వెంకటేశ్వర్లు. నేను గ్రామంలో సానిటరీ వర్క్ చేస్తూ ఉంటాను. గతంలో మాకు జీతాలు రెండు నెలలకు ఒకసారి వస్తూ ఉండేవి. కానీ ఈ సెక్రటరీ వచ్చిన తర్వాత ఏ నెల జీతం పెండింగ్ లేకుండా చెల్లిస్తున్నారు. అదే విధంగా రెండు రోజులకు ఒకసారి ఊరు మొత్తం బ్లీచింగ్ చల్లిస్తున్నారు. మాకు జీతాలు సక్రమంగా అందటానికి పిఎస్ సహాయ పడుతున్నారు. ఆయనకు ధన్యవాదాలు.

## టీడీపీతోనే కురుబలకు మేలు


– రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** టీడీపీతోనే కురుబలుకు మేలు జరుగుతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత , జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. విద్యతో కురుబలు రాజకీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపు

వివరాలు 2లో...



# మమ్మలను ఈ ట్రాఫిక్ ఇబ్బందుల నుంచి కాపాడేవారు లేరా...!



మొదటి పేజీ తరువాయి

ఉండటం వాటిని కొనుక్కుంటానికి వచ్చినటువంటి వాళ్ళు బండ్లను రోడ్లమీద నిలబడంతో ట్రాఫిక్కుకు విపరీతమైన అంతరాయంగా ఉంటుందని సాయంత్రము 6 నుంచి 8 వరకు రోడ్డంతా ట్రాఫిక్కుతో బస్సులు కానీ బైకులు కానీ వెళ్లడానికి నరకయాతన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా దీనిమీద అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని రోడ్డు ఇరువైపులా ఉన్నటువంటి కాలువలను సైతం పూడ్చి వాటి మీద కట్టడాలు కట్టడం జరిగింది వర్షం పడిన తరుణంలో కాలువలో వెళ్ళవలసిన నీరంతా రోడ్డు మీదనే ప్రవహిస్తుందని అలా ప్రవహించడం వల్ల రోడ్డు పాడైపోతున్నాయని బాధను వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వీటి మీద తక్షణమే చర్యలు తీసుకోవాలని రోడ్డు కిరువైపులా బండ్లు ఉంచకుండా దుకాణదారులు బండ్లు వెనక్కి పెట్టుకునే విధంగా రోడ్లమీద నడిచే వాహనాలకు ఇబ్బంది కలగకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని ప్రభుత్వ అధికారులు ప్రజలు కోరుతున్నారు.

# వెల్లటూరు అభివృద్ధే నా లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

కలగకుండా ప్రజలందరికీ సహాయ సహకారాలు అందిస్తున్నారని గ్రామ ప్రజలందరూ శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## సర్టిఫికెట్ తీసుకోవడానికి సహాయం చేశారు



నా పేరు లక్ష్మీనారాయణ చారి శిరసనగండ్ల మాది వెల్లటూరు గ్రామం. నేను వృత్తి రీత్యా టైలరింగ్ పనిచేస్తూ ఉంటాను. సెంటర్లో షాపు నాది. శ్రీనివాసరావు మంచి వ్యక్తి. గతంలో రోడ్డు కానీ వీధిలైట్లు కానీ సరిగా ఉండేది కాదు. ఈ మధ్యకాలంలో రోడ్లు వీధిలైట్లు ఇవన్నీ దగ్గరుండి చేపిస్తున్నాడు. మా అమ్మగారు ఇటీవల చనిపోయింది. ఆమె డెత్ సర్టిఫికెట్ కోసం నేను పడుతున్న ఇబ్బందులు గ్రహించిన శ్రీనివాసరావు.. దగ్గరుండి నాకు సర్టిఫికెట్ తీసుకోవడానికి సహాయం చేశారు. పంచాయతీ సెక్రెటరీ ఊరిని అభివృద్ధి చేస్తున్నందుకు మాకు చాలా ఆనందంగా ఉంది బాగా పనిచేస్తున్నందుకు ధన్యవాదాలు.

# మీకోసం వెబ్ సైట్‌లో పి.జి.ఆర్.ఎస్ అర్జీలు

మొదటి పేజీ తరువాయి

సమర్పించే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని అన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల వివరాలను 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీల వివరాలు "మీకోసం.ఏపీ.గోవ్.ఇన్" (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో సహా అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, వాటికి సంబంధించిన సమాచారం తెలుసుకొనుటకు 1100 కి నేరుగా ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

**కి 100 కి.మీ.,పుదుచ్చేరికి 110 కి.మీ, చెన్నైకి 180కి.మీ దూరంలో కేంద్రీకృతం అయి ఉన్నదన్నారు. ఆదివారం మధ్యాహ్నం సమయానికి 12కి.మీ వేగంతో తుపాన్ కదలికలు ఉన్నాయన్నారు. 24 గంటలలో ఉత్తర తమిళనాడు- పుదుచ్చేరి తీరాలకు సమాంతరంగా కదిలే అవకాశం ఉందని వాతావరణ విపత్తుల సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ప్రకటన విడుదల చేశారన్నారు.ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని కలెక్టర్ అప్రమత్తం చేశారు.**

# తుపాను ప్రభావంతో కంట్రోల్ రూములు

**- జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయడానికి, వారికి సహాయక చర్యలు అందించటానికి గుంటూరు జిల్లా మరియు జిల్లాలోని ప్రతి పోలీస్ సబ్ డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి, నిరంతర పర్యవేక్షణ కొరకు పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని నియమించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. పోలీస్ సబ్‌డివిజన్‌ల వారీగా కంట్రోల్ రూమ్ నంబర్లు ను ఎస్పీ ఆదివారం వెల్లడించారు. ఈస్ట్ సబ్‌డివిజన్ 0863-2223353, వెస్ట్ సబ్‌డివిజన్ - 0863-2241152 / 0863-2259301, నార్త్ సబ్‌డివిజన్ -08645-237099, సౌత్ సబ్‌డివిజన్ - 0863-2320136, తెనాలి సబ్‌డివిజన్ - 08644-225829, తుళ్లూరు సబ్‌డివిజన్ - 08645-243265, జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్: 0863-2230100 అని వివరించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రమాదకర వంతెనలు, బ్రిడ్జిలు, కల్వర్టుల వద్ద పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశాం.ప్రధాన రహదారులు, రోడ్లపై ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అత్యవసర స్పందన బృందాలను నియమించాం. ప్రజలు కూడా అత్యవసరమైతే తప్ప గృహాల నుండి బయటకు రాకుండా పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. తుఫాన్ పరిస్థితుల్లో సమగ్ర సమన్వయ చర్యలు చేపట్టినట్లు ఎస్పీ వివరించారు. గుంటూరు జిల్లా పోలీస్ శాఖ తరఫున తుఫాన్ ప్రభావిత ప్రాంతాలు, ముంపు ముప్పు ఉన్న గ్రామాలను ముందస్తుగా గుర్తించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ అన్ని స్థాయిల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయబడ్డాయి. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం జిల్లా స్థాయిలో, అలాగే ప్రతి పోలీస్ సబ్‌డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రతి కంట్రోల్ రూమ్‌కు సీఐ మరియు ఎస్సైలను నోడల్ అధికారులుగా నియమించి, వారి పర్యవేక్షణలో ఎస్సైలు, సిబ్బంది నిరంతర విధుల్లో ఉంటారని ఎస్పీ పేర్కొన్నారు.





# ఓబీసీ రిజర్వేషన్లకై 15న ఛలోఢిల్లీ

**- అఖిల భారత ఓబీసీ సంఘం జాతీయ అధ్యక్షులు వరప్రసాద్ యాదవ్ పిలుపు**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** చట్టసభలలో ఓబీసీ లకు రిజర్వేషన్లు అమలు చేయాలని , ఏపీ,తెలంగాణ,మహారాష్ట్ర రాష్ట్రాల లో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు జనాభా ధమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పన కై పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 15,16 వ తేదీ లలో ఓబీసీ ల ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకర్ల సమావేశంలో వరప్రసాద్ యాదవ్ ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం అధ్యక్షులు యూ. నరిసింహారావు , ఓబీసీ మహిళా సంఘం ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఉమా బాయి ల తో కలిసి మాట్లాడుతూ ఏపీలో టీడీపీ సంకీర్ణ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో బీసీ లకు హామీ ఇచ్చిన 34 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి రాజ్యాంగ సవరణ బిల్లు ప్రస్తుత శీతాకాల సమావేశాలలో ప్రవేశ పెట్టి ఆమోదం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. టీడీపీ ప్రభుత్వం ఆనాదిగా బీసీ లకు అండంగా ఉందని, గత ప్రభుత్వం హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 34%రిజర్వేషన్ల అమలుపై అన్యాయం జరిగితే టీడీపీ పార్టీ సుప్రీంకోర్టులో ఎస్ పి ఎల్ ద్వారా న్యాయ పోరాటం చేశారని వరప్రసాద్ యాదవ్ గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం లో కీలక భాగస్వామి గా ఉన్న టీడీపీ బీసీ రిజర్వేషన్ ల రాజ్యాంగ సవరణ కై ప్రధాని నరేంద్ర మోదీ వద్దకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు నాయకత్వం లో బీసీ మంత్రులు, బీసీ సంఘాల ప్రతినిధులతో ఢిల్లీకి పంపి కేంద్రం తో చర్చలు జరిపి స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ లు అమలు చేసేలా కృషి చేయాలని వరప్రసాద్ యాదవ్ సీఎం నారా చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు.

# టీడీపీతోనే కురుబలకు మేలు

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

మొదటి పేజీ తరువాయి

సాధించొచ్చునని వెల్లడించారు. గుంటూరు నగరంలోని ఓ కన్వెన్షన్ సెంటర్ లో గుంటూరు జిల్లా కురబ సామాజిక జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. టీడీపీతోనే బీసీలకు అన్ని విధాల మేలు జరుగుతోందని స్పష్టంచేశారు. టీడీపీని స్థాపించిన తొలి నాళ్లలో అన్న ఎన్టీఆర్ కురుబలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించారన్నారు. తన తండ్రి, మాజీ మంత్రి ఎస్.రామచంద్రారెడ్డిని రాజకీయంగా ఎంతో ప్రోత్సాహమందించారన్నారు. అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు రాజకీయ ప్రోద్బలంతో తన తండ్రి 14 శాఖలకు మంత్రిగా పనిచేశారన్నారు. ఆనాటి నుంచి కురుబలకు టీడీపీ రాజకీయ అండదండలు అందిస్తూ వస్తోందన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కురుబలు తమ బిడ్డలతో ఉన్నత చదువులు చదించాలన్నారు. అంతకుముందు నగరంలోని జిన్నా టవర్ నుంచి శ్రీ స్వేర్ ఫంక్షన్ హాల్ వరకూ జరిగిన ర్యాలీలో మంత్రి సవిత పాల్గొన్నారు. ఓపెన్ టాప్ జీప్ లో అభివాదం చేస్తూ ముందుకు సాగారు. మార్గమధ్యంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి సవిత పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అక్కడి నుంచి పాదయాత్రగా ఫంక్షన్ హాలుకు చేరుకున్నారు. మంత్రి సవితను భారీ గజమాలతో కురుబ



సామాజిక వర్గీయులు ఘనంగా సత్కరించారు. గుంటూరు జిల్లా కురబ సామాజిక నూతన జిల్లా కమిటీ అధ్యక్షుడు మర్రి సత్యనారాయణ, ఇతర సభ్యులను మంత్రి సవిత అభినందించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన విమలమ్మ బృందం ఆలపించిన గీతాలు ఆహూతులను ఉర్రూతలూగించాయి. కార్యక్రమంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవంద్రప్ప, కురుబ సామాజిక వర్గ ప్రతినిధులు తట్టి అర్జునరావు, సూర్యనారాయణ మాస్టారు, కార్పొరేటర్ సంకూరి శ్రీనివాసరావు, పి.లక్ష్మి, బి .యాదగిరి, దన్నే అశోక్ కుమార్, కురుబ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంపును సందర్శించిన ఎమ్మెల్యే చదలవాడ



**- 200 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ**

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం పమిడిపాడు సెయింట్ జాన్స్ హై స్కూల్ వద్ద ఆదివారం కాటూరి మెడికల్ కాలేజీ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని మెడికల్ క్యాంపు ని సందర్శించారు. ఈ క్యాంప్ నరసరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనాటి శ్రీనివాసరావు నిర్వహణలో జరిగింది. ఈ కార్యక్రమంలో కాటూరి మెడికల్ కాలేజీ హాస్పిటల్ నుంచి 20 మంది వైద్యులు పాల్గొని వివిధ రకాల వైద్య పరీక్షలు చికిత్సలు నిర్వహించారు. దాదాపు 200 మంది ప్రజలు ఈ క్యాంపులో వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ సయ్యద్ జిలాని తదితరులు పాల్గొన్నారు. శాసనసభ్యులు మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్య క్యాంపులు గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేదలకు చాలా ఉపయోగకరంగా ఉంటాయని వైద్య సేవలను ప్రజలకు సౌకర్యవంతంగా అందించడం అతి ముఖ్యమని అన్నారు. మెడికల్ క్యాంప్ ల ద్వారా ప్రజలకు తమ ఆరోగ్య సమస్యలను తెలుసుకొని సరైన చికిత్స తీసుకోవడానికి అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పార్టీ నాయకు లు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ముఖ్య మంత్రి సహాయనిధి చెక్ అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** రొంపిచర్ల మండలం సంతగుడిపాడు తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మంజుల ఆంజనేయులు అనారోగ్యంతో మరణించిన సందర్భంగా వారి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 1,49,000 చెక్‌ను శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంజుల ఆంజనేయుల మరణం తెలుగుదేశం పార్టీకి తీరని నష్టమని పార్టీలో అందరి ప్రియమైన నాయకుడని తెలిపారు. ఆయన మరణ సమయంలోనే ఎల్ఓసి కింద కుటుంబానికి రూ. 8.50 లక్షలు అందించామని ప్రస్తుతం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 1,49,000 చెక్‌ను అందించడంతో కలిపి మొత్తం రూ. 9,99,000 అందించబడ్డాయని వివరించారు. ఆంజనేయుల కుటుంబానికి అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యంగా కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలకు ఎలాంటి కష్టం రాకుండా అన్ని చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలం నాయకులు, పార్టీ కార్యకర్తలు భాగస్వాములుగా పాల్గొన్నారు.

# 4న దాచేపల్లి జరిగే సిపిఐ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి

**- సిపిఐ ఏరియా కార్యదర్శి సత్యనారాయణ రాజు**

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** సిపిఐ ఏరియా కార్యదర్శి సత్యనారాయణ రాజు పిలుపుమేరకు నరసరావుపేట లోని సిపిఐ కార్యాలయంలో ఎన్ఎస్పి శాఖ సమావేశం నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 4వ తేదీన దాచేపల్లి సిపిఐ జనులబడి సమావేశం జరుగుతుందని ఆ సమావేశం జయప్రదం చేయాలని ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జి ఈశ్వరయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యురాలు అక్కినేని వనజ మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన భవిష్యత్తు కార్యక్రమం రూపొందించేం దుకు అదేవిధంగా కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్స వం జయప్రదం కోసం జరిగే సమావేశంలో సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ



సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కె చిన్న జాను సైదా సిపిఎస్ సీనియర్ నాయకులు ఉప్పలపా టి రంగయ్య సిపిఐ నాయకులు జరీనా సూరి నాయుడు రాము రుక్మిణి అమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు నరసరావుపేట డిఎస్పి మాస్ వార్నింగ్

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట సబ్ డివిజన్ ఆఫీసు నందు డీఎస్పీ ఎం హనుమంతరావు ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్ ల పరిధులలో రౌడీషీ టర్లు నేరచరిత్ర కలవారికి కౌన్సిలింగ్ నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ ఎం హనుమంతరావు మాట్లాడుతూ జిల్లాలోని రౌడీ షీట్లు కలిగిన వ్యక్తుల ప్రవర్తన వారు నిర్వహించే పనులు వారి జీవన విధానంపై నిఘా ఉంటుం దని కౌన్సిలింగ్ కు వచ్చిన వారికి పోలీసు అధికారులు తెలియజేశారు. సత్ప్ర వర్తనతో జీవించాలని నేర ప్రవృత్తిని మానుకొని సమాజం లో మంచి పౌరులుగా జీవించాలని చట్ట వ్యతి రేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. ఎవరైనా పోలీస్ వారి సూచనలను బేఖాతరు చేసిన అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసు కోవడం జరుగుతుందని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరసరావు పేట 1వ పట్టణ, 2వ పట్టణ, నరసరావుపేట రూరల్, చిలకలూరిపేట టౌన్, వినుకొండ టౌన్, వినుకొండ రూరల్, ఈపూరు, శావల్యాపురం నుండి హాజరు అయిన రౌడీషీటర్ల కు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ద్వారా హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా సీఐలు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.








## పెంచలయ్య హత్యను ఖండిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** కామ్రేడ్ కే పెంచలయ్య హత్యను ఖండిస్తూ దుగ్గిరాల శివాలయం సెంటర్లో సిపిఎం పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన జరిగింది .సిపిఎం పార్టీ మండల కార్యదర్శి.జెట్టి బాలరాజు మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు గంజాయి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా కళారూపాలను రూపొందిస్తూ ప్రజలను యువకులను చైతన్య పరుస్తున్న ప్రజా నాట్యమండలి నెల్లూరు జిల్లా కళాకారుడు పెంచలయ్యను హత్య చేయటం దారుణమని హత్యకు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కోరారు. కళాకారులను హత్య చేసినంత మాత్రాన కళా ఉద్యమాలు ఆగవ ని హత్యలతోఉద్యమాలు ఆపలేరని ఈ హత్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని హత్య చేసిన దోషులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్. సుబ్బారావు, వి. జగన్మోహన్రావు, బి. చిరంజీవి ,పి. వరప్రసాదరావు ,జి. శ్రీనివాసరావు, ఎన్. యోగేశ్వరరావు, వై. కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రవితేజ హాస్పిటల్ నందు టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**మాచర్ల మేజర్ న్యూస్:** వైద్య సేవలు అతి తక్కువ ఉన్న మాచర్ల పట్టణంలో రవితేజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ స్థాపించి అన్ని రకాల వైద్య సేవలు అందిస్తూ ప్రజలలో మంచి పేరు గడిస్తూ నూతనంగా రవితేజ హాస్పిటల్ నందు మొట్టమొదటిసారిగా కిరణ్ IVF హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా టెస్ట్ ట్యూబ్ బేబీ నూతన కేంద్రం ఏర్పాటు చేయటం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి హాజరై టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ ను ప్రారంభించారు. ఐవిఎఫ్ డాక్టర్ గోనుగుంట్ల సుష్మ మాట్లాడుతూ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ ప్రారంభించిన రోజే దాదాపు సంతానం లేని 54 జంటలు రవితేజ హాస్పిటల్ కి రావడం జరిగిందని వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి జంటలకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని డాక్టర్ సుష్మా తెలిపారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథి మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున్ రావు నూతన టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొని రవితేజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ శ్రీకాంత్ సుష్మ మాచర్ల పట్టణంలో స్థాపించటం ఈ ప్రాంత ప్రజలకు అన్ని రకాల నూతన వైద్య సేవలు అందిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు అని ఈరోజు సంతానం లేని దంపతులకు టెస్ట్ ట్యూబ్ బేబీ మరియు ఐవీఎఫ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయటం ఆనందదాయకమని వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ చైర్ పర్సన్ మదర్ సాహెబ్ , మాచర్ల పట్టణ అధ్యక్షులు కొమెరా దుర్గారావు , రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ కుర్రి శివారెడ్డి , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్దిగపు పెద్ద వెంకటరామిరెడ్డి ,మద్దిగడుపు చిన్న వెంకటరామిరెడ్డి , రాష్ట్ర వాణిజ్య కార్యదర్శి పంగులూరి పుల్లయ్య ,, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోలూరి నరసింహారావు , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యనమల కేశవరెడ్డి , మూడవత్ వజ్రం నాయక్ ,బిజెపి అధ్యక్షులు ఓర్సు క్రాంతి కుమార్ , పట్టణ జనసేన అధ్యక్షులు లాల్ కృష్ణ గౌడ్ , మాచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శీను , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిక్క కొండలు , కౌన్సిలర్లు దస్తగిరి కోటి రెడ్డి , చందు గౌడ్ , పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పిన్నంశెట్టి కృష్ణ , మాచర్ల పట్టణ డాక్టర్స్ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ఎస్.ఎస్.ఎన్ కళాశాలలో బాలోత్సవం జిల్లా స్థాయి సాంస్కృతిక పోటీలు

## - దేశభక్తి, జానపద గీతాల పాటలు, కోలాటంతో కదం తొక్కిన చిన్నారులు



ఉపాధ్యాయులు, పట్టణ ప్రజలతో ఎస్.ఎస్.ఎన్ కళాశాల ప్రాంగణం కళ కళలాడింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా హాజరైన ఎంఏఎం కళాశాలల చైర్మన్ మేధరమెట్ల రామశేషగిరిరావు, ఎస్.ఎస్.ఎన్ కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కపలవాయి విజయ్ కుమార్, లిఖిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ రామినేని వినోద్ కుమార్ రెడ్డి తదితరులు హాజరై చిన్నారుల ప్రదర్శనలు తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. బాలోత్సవం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రదర్శనకు వచ్చిన చిన్నారులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఉదయం అల్పాహారం, మధ్యా హ్నం భోజనం ఏర్పాటు చేశారు. కళాశాల ప్రాంగణం మొత్తం ఎటు చూసినా బాలల కేరింతలు,చిన్నారుల నవ్వులే కనిపించాయి. ఈ కార్యక్రమంలో నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత రమేష్ మెడికల్ క్యాంప్ నిర్వహించి ఉచిత మెడికల్ టెస్టను చేశారు అనంతరం పిల్లలకు పూల మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

పద్యాలు/అభినయ గేయాలు,దేశ భక్తి గేయాలు, రైమ్స్, విచిత్ర వేషధారణ, మెమొరీ టెస్ట్, బెస్ట్ ఫ్రమ్ వేస్ట్, వక్తృ త్వం మ్యాథ్స్ క్విజ్, మట్టితో బొమ్మలు వంటి తదిత ర పోటీలలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమాలను వీక్షించేందుకు చిన్నారుల తల్లిదం డ్రులు, బంధువులు,

# భక్తులు ఆన్లైన్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**పెదకాకాని మేజర్ న్యూస్ :** శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానమునకు విచ్చేయు భక్తుల దేవస్థానము నందు వసతి గదులు, దర్శనములు, రాహు కేతు పూజలు, స్వామి వారి అభిషేకములు, చండీ రుద్ర హెూమ పూజలు ఇతర సేవలు అన్నియు బుకింగులు అదే విధముగా ప్రసాదముల టోకెన్ల విక్రయములు ఆన్ లైన్ ద్వారా అందుబాటులో ఉంచుట జరిగిందని ఈ సదుపాయాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు ఆ విధముగా ఆన్ లైన్ ద్వారా వివిధ సేవలు, దర్శనములు టికెట్స్ బుక్ చేసుకొని మరియు ప్రసాదము టోకెన్లు పొందిన భక్తులను ఆలయము వద్ద సాధారణ క్యూలైన్ల లో ఎక్కువ సమయము వేచి ఉండే అవసరము లేకుండ త్వరితగతిన దర్శనము మరియు ప్రసాదములు పొందుటకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు భక్తులు వివిధ సేవల కొరకు https://www.aptemples.org అను వెబ్ సైట్ ద్వారా మరియు మనమిత్ర whatsapp నెంబర్ 95523 00009 ద్వారా క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు, గూగుల్ పే, ఫోన్ పే, పేటియం, మరియు నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లించి టిక్కెట్స్ పొందవచ్చు అన్నారు. భక్తులు అందరు సదరు ఆన్ లైన్ సదుపాయములను సద్వినియోగం చేసుకొనవలసినదిగా కోరారు

# జీఓ నెంబర్ 77 రద్దు చేసి విద్యా విధానాల్లో మార్పులు తేవాలి: ఎస్ఎఫ్ఐ





**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ఉన్నత విద్యారంగం పెద్ద ఎత్తున ప్రైవేటీకరణ జరుగుతుందని ఈ విధానంతో పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతారని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కళాధర్ పేర్కొన్నారు. నగరంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో జిల్లా 50 వ మహా సభ జరిగింది. ముఖ్య అతిధి కాలాధర్ మాట్లాడుతూ రాష్ట్ర విభజనతో ఏపీలో 17 ప్రభుత్వ విశ్వవిద్యాలయాలున్నాయి. యూనివర్సిటీలో గత 15 ఏళ్లుగా రిక్రూట్మెంట్ లేకపోవడం తో ప్రొఫెసర్లు ,అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు ప్రస్తుతం నాలుగు వేలకు పైగా ఖాళీలున్నాయి. వైస్ ఛాన్సలర్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్స్ నియామకం పూర్తిగా రాజకీయ కోణంలోనే జరుగుతున్నాయి. రాష్ట్రంలో బ్రౌన్ ఫీల్డ్ యూనివర్సిటీల పేరుతో గీతం, కోనేరు లక్ష్మయ్య , విజ్ఞాన్, వీట్, ఎస్ఆర్ఎం, అమృత, మోహన్ బాబు, అపోలో మొదలైన ప్రైవేట్ డీమ్డ్ యూనివర్సిటీలు పనిచేస్తున్నాయి వీటిపై ప్రభుత్వ నియంత్రణ లేదు. రాష్ట్రంలోని 280 ఇంజినీరింగ్ కాలేజీలు, 200 ఎంబీఏ ,ఎంసీఏ కాలేజీలు 150 ,బి ఫార్మసీ కళాశాలలో 90శాతం ప్రైవేట్ కాలేజీలో వీటిలో విద్యా ప్రమాణాలపై తనిఖీ యంత్రాంగం లేదు. రాష్ట్రంలో 1353 డిగ్రీ కాలేజీల్లో 1080 ప్రైవేటు డిగ్రీ కాలేజీలు 152 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు ఉండగా అందులో 57 డిగ్రీ కాలేజీలుగా ఉన్నాయి. రాష్ట్రంలో ఎంతో చరిత్ర కలిగిన ఎయిడెడ్ డిగ్రీ కాలేజీలు ప్రభుత్వా అనుసరిస్తున్న విధానం ఫలితంగా గత రెండు సంవత్సరాల్లో అన్ ఎయిడెడ్ కాలేజీలుగా 70 కాలేజీలు అయ్యాయి. మిగిలిన 50 ఎయిడెడ్ డిగ్రీ కాలేజీల్లో కొద్ది సంఖ్యల్లో ఎయిడెడ్ సిబ్బంది ఉన్నారు. జీఓ నెంబర్ 77 రద్దు చేయాలి. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె ప్రసన్నకుమార్, ఎస్ఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం కిరణ్, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భావనారాయణ, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కృష్ణ కాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్. సమీర్,జిల్లా అధ్యక్షులు కె పవన్ కుమార్, సహాయ కార్యదర్శి అన్సారీ, కిరణ్ దాసరి, అమృత వర్షిని, ఉపాధ్యక్షులు సౌమ్య, రూపాస్, కమిటీ సభ్యులు యశ్వంత్, సుర్జిత్, అజయ్, అభిలాష్, అనిల్,తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులుగా శ్రీనివాసరావు ఎన్నిక

## - బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులుగా రెండవ సారి ఎన్నికైన తుల్లిమిల్లి శ్రీనివాసరావు ని బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు వారికి భారతీయ జనతా పార్టీ స్థానిక జిల్లా కార్యాలయంలో ఆదివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతుల కోసం ఎనలేని కృషి చేస్తున్నారని వారి కోసం అనేక పథకాలను రూపొందించి రైతు బాగుంటేనే మనమందరం బాగుంటామని అందుకోసం రైతులని పంటల భీమా ద్వారా గాని గిట్టుబాటు ధర సంబంధించి విషయంలో గాని అనేక విషయాలు రైతులకి అండగా ఉంటున్నారని ఇటువంటి విషయాలన్నీ రైతులందరికీ చేరవేసి భారతీయ జనతా పార్టీని బలవపేతం చేయాలని కోరారు. నూతనంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా నియామకం అయినా జిల్లా అధ్యక్షులు తుల్లిమిల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నా వంతుగా శక్తివంచన లేకుండా గుంటూరు జిల్లాలో కిసాన్ మోర్చా ని బలోపేతం చేయుటకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో గాని కేంద్రంలో గాని రైతుల కోసం తీసుకువచ్చిన పథకాలను రైతులు అందరికీ చేరవేసే విధంగా నేను పని చేస్తానని చెప్పారు. నా నియామకానికి అవకాశం కల్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవకి, రాష్ట్ర సంఘటనా మంత్రి నూకల మధుకర్ జీ కి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామికి, జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావుకి ధన్యవాదములు తెలియజేశారు.



# జేవీఎం హాస్పటల్ సేవలు అభినందనీయం

## - తులసి రామచంద్ర ప్రభు

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** సమాజంలోని ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ వ్యాపారవేత్త తులసి రామచంద్ర ప్రభు సూచించారు. గుంటూరు శివారు లాలుపురం గ్రామంలో ఆదివారం గుంటూరు నగరం మణిపురం బ్రిడ్జి సమీపంలోని జెవిఎం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. శిబిరాన్ని రామచంద్ర ప్రభు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... జేవీఎం హాస్పిటల్ యాజమాన్యం హాస్పటల్లో పేదలను దృష్టిలో ఉంచుకొని కేవలం రూ.100 లు ఓపి ఫీజుగా నిర్ధారించటం అభినందనీయం. ముఖ్యంగా రూ.3 వేలు విలువ గల రక్త పరీక్షలు కేవలం రూ 399 కే, రూ.3,500ల రక్త పరీక్షలు రూ.799 కి చేయటం విశేషం అన్నారు. ఈ సందర్భంగా జేవిఎం హాస్పిటల్ అధినేత డాక్టర్ జవ్వాజి కోటి నాగయ్య ను ప్రభు అభినందించారు. హాస్పటల్ అధినేత డాక్టర్ కోటి నాగయ్య మాట్లాడుతూ... సేవా భావంతో గత కొన్నేళ్లుగా తెనాలి పట్టణంలో వైద్య సేవలు అందించామని సూచించారు. ఇటీవల గుంటూరు నగరంలో కూడా జేవిఎం హాస్పిటల్ ప్రారంభించి సేవలు విస్తరించామని వివరించారు. శిబిరానికి వచ్చిన 146 మందికి షుగర్, బిపి తదితర పరీక్షలు జరిపారు. అనంతరం వివిధ విభాగాలకు చెందిన వైద్యులు వారిని పరీక్షించి సలహాలు సూచనలు అందించారు. అవసరం మేరకు ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు వేద, లక్ష్మి, సాయికిరణ్, విజయ్, కళ్యాణ్, వాసు, కాటూరి శ్రీను మాస్టారు, హాస్పటల్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




# సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.కృష్ణమోహన్ ఉద్యోగ విరమణ

## - ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట వినుకొండ రోడ్డు లోని ఎస్ఎన్ ఆర్ గ్రాండ్ ఫంక్షన్ హాల్లో ఎన్ఎస్పి సూపరిం టెండెంట్ ఇంజనీర్ పి.కృష్ణమోహన్ ఉద్యోగ విరమణ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు పాల్గొన్నారు. పి.కృష్ణమోహన్ ఎన్ఎస్పి విభాగంలో సూపరింటెండెంట్ ఇంజనీర్గా విస్తృతంగా సేవలు అందించారు. ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో సహెూద్యోగులు, సన్నిహితులు సహకారులు అందరూ పాల్గొన్నారు. చదలవాడ అరవిందబాబు పి.కృష్ణమోహన్కు ఘనంగా సత్కారం చేశారు. కార్యక్రమంలో అధికారులు సహెూద్యోగులు పి.కృష్ణమోహన్కు విరమణ సందర్భంగా పుష్పమాలలు అందజేసి సత్కారం చేశారు.

# రూ.10వేల ఆర్థికసాయం అందజేత

**మంగళగిరి, మేజర్ న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతున్న పెనుమాక గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త అద్దంకి నాగభూషణం కుటుంబానికి ఆదివారం పెనుమాక ప్రాథమిక సహకార సంఘంసొసైటీ అధ్యక్షులు కళ్ళం శివగోవిందరెడ్డి రూ.10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. నియోజకవర్గ టీడీపీ నాయకులు కొల్లి సురేష్ నెలకి సరిపడ నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా గుంటూరు పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు, గురజాల నియోజకవర్గ పరిశీలకులు కళ్ళం రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ సేవకు పార్టీలు ఉండవని చెప్పారు. అవసరానికి అండగా నిలబడటమే మానవత్వం అన్నారు. ప్రజలు బాధలో ఉన్నప్పుడు పార్టీ అనే మాటే ఉండకూడదని, ఆపదలో ఉన్న ప్రతి ఇంటిని ఆదుకోవడమే నిజమైన ప్రజాసేవ అన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జాన్ ప్రకాష్ , తాడేపల్లి మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బొబ్బ రవితేజ, తాడేపల్లి మండల మాజీ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కళ్ళం చేతన్ రెడ్డి , అత్తోట రాంబాబు, మల్లవరపు మస్తాన్ రావు, పఠాన్ అక్బర్ ఖాన్ పాల్గొన్నారు.

## బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులుగా తుల్లిమిల్లి శ్రీనివాసరావు నియామకం



**మంగళగిరి మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులుగా మంగళగిరి నగరానికి చెందిన తుల్లిమిల్లి శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో శ్రీనివాసరావుకు నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రైతుల కోసం ఎనలేని కృషి చేస్తున్నారని, వారి కోసం అనేక పథకాలను రూపొందిస్తున్నారని తెలిపారు. రైతు బాగుంటేనే మనమంతా బాగుంటామని భావించిన ప్రధాని మోదీ రైతులకు పంటల భీమా, గిట్టుబాటు ధర కల్పించి అండగా ఉంటున్నారని తెలిపారు. రానున్న కాలంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులుగా నియమితులైన తుల్లిమిల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో కిసాన్ మోర్చా ని బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క రైతుకు చేరవేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి అవకాశం కల్పించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర సంఘటనా మంత్రి నూకల మధుకర్ జీ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామి, జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు కు కృతజ్ఞతలు తెలిపారు.


## దిత్వా తుఫాన్ నేపథ్యంలో రైతుల ఆందోళన

### - ఏడిఏ శ్రీకృష్ణదేవరాయలు



**మాచవరం మేజర్ న్యూస్ :** దిత్వా తుఫాను ప్రభావం దృష్ట్యా మాచవరం మండలం రైతుల్లో ఆందోళన మొదలైంది. ఆదివారం ది త్వ తుఫాను ప్రభావము చినుకులు పడటంతో రైతు భయాందోళన గురవుతున్నారు. వరి పైరు కోయుటకు సిద్ధంగా ఉండగా, తుఫాన్ ప్రభావం ఉంటుందని, రైతులు గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. ఇటీవల ఎక్కువ వర్షాలు పడటంతో పంటలు దెబ్బతిన్నాయి. వరి పైరు కోసినవారు వరి ధాన్యాన్ని ఇంటి దగ్గరకు తరలించారు. ఆరబోసుకున్న వరి ధాన్యం చినుకులు పడటంతో రైతులు కోతలు ఎత్తుకుంటూ, చినుకులు పడుతుంటే రైతులు ఆందోళన చెందుతున్నారు. కోతకొచ్చిన వరి పైరు పడిపోతుందని ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ సహాయ సంచాలకులు బి శ్రీకృష్ణదేవరాయలు, పిడుగురాళ్ల హార్టికల్చర్ అధికారిని అంజలి భాయ్, మండల వ్యవసాయ అధికారిని కే రామమ్మ లు రైతులకు దిత్వ తుఫాను దుష్ట్యా సూచన లు, సలహాలు అందజేశారు.

## పొన్నూరులో వివాహ నిశ్చయ తాంబూలాల వేడుక



**పొన్నూరు మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు, సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్తె వివాహ నిశ్చయ తాంబూలాల వేడుక పొన్నూరు పట్టణంలోని పరంధయ్య కన్వెన్షన్ సెంటర్ లో కన్నుల పండుగలా జరిగింది. ఆ వేడుకకు హాజరైన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి కాబోయే నూతన వధూవరులు వైదీప్తి - కెవిన్ రామ్ లను ఆశీర్వదించారు.

# నవోదయ మోడల్ గ్రాండ్ టెస్ట్ కు విశేష స్పందన

**❖ 1600 మంది హాజరు ❖ విజేతలకు రూ. 70 వేల బహుమతుల ప్రధానం**



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలోని శ్రీ విజేత కాన్సెప్ట్ స్కూల్ లో ఆదివారం నిర్వహించిన నవోదయ మో డల్ గ్రాండ్ టెస్ట్ కు విశేష స్పందన లభించిందని ఆ పాటశాల మానేజింగ్ డైరెక్టర్ కావూరి సాయి కుమార్ డైరెక్టర్ ఆవులమంద బ్రహ్మయ్య లు తెలిపారు. మోడల్ టెస్ట్ కు 3 వ తరగతి నుండి 8 వ తరగతి వరకు నిర్వహించిన పరీక్ష కు రాష్ట్ర వ్యాప్తంగా 1600 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు అయినట్లు తెలిపారు. ఈ పరీక్షలో 3 వ తరగతిలో వి. అభిజ్ఞ శ్రీ కార్తీక్, ఎం. వాసంతి, టి. లాలిత్య విద్మహిలు, ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులు సాదించగా 4 వ తరగతిలో కే. భావజ్ఞ, వి.మహాలక్ష్మి, యం. జై శ్రీ వినయి లు, 5వ తరగతిలో బివి. ప్రభంజన్, జి. విక్ష, ఎస్. వర్షిత్ రాజ్ లు, 6 వ తరగతిలో సిహెచ్. వెంకట నరేంద్ర రెడ్డి, డి. రామ్ తేజ, టి. అభిక్ సాయి లు, 7వ తరగతిలో ఎ.జశ్వంత్ రెడ్డి, జే. శ్యాం జోయెల్, ఎం. హర్షిత్ రెడ్డి లు 8వ తరగతిలో సిహెచ్. స్వర్నదీప్, ఎ. హితేంద్ర, జిఎంవి. సాకేత్ విజేతలుగా నిలిచినట్లు వెల్లడించారు. విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉచిత బోజన వసతి కల్పించటంతో పాటు విజేతలకు తమ పాటశాలలో 10 వ తరగతి వరకు ఉచిత విద్యను అందించేందుకు బాండ్ లు పంపిణి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, అతిధులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎన్జీవో తెనాలి యూనిట్ అధ్యక్షులుగా భిక్షాలు

### - భారీ మెజారిటీతో బిక్షాలు ప్యానల్ ఘన విజయం




**తెనాలి మేజర్ న్యూస్ :** ఎపి ఎన్జీవో తెనాలి యూనిట్ నూతన అధ్యక్షులుగా బిసి వెల్ఫేర్ అధికారి బిక్షాలు ఘన విజయం సాధించారు. ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ తెనాలి తాలుక యూనిట్ ఆధ్వర్యంలో శనివారం జరిగాయి. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికలు ఏకగ్రీవంగా ప్రకటించేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బేతాళ కృష్ణమోహన్ వర్సెస్ మరో మాజీ అధ్యక్షులు మన్నె మల్లిఖార్జునరావు ప్యానల్ అన్నట్లుగా పోటాపోటర్గా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎవరికి వారే గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. చివరకు మాజీ అధ్యక్షులు బేతాళ కృష్ణమోహన్ మద్దతు ప్రకటించిన బిక్షాలు ప్యానల్ భారీ మెజార్టీతో ఘన విజయం సాధించింది. స్థానిక ఎన్జీవో కళ్యాణమండపంలో జరిగిన పోలింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 3 గంటలతో ముగిసింది. ఎన్నికల అధికారిగా కె ఎన్ సుకుమార్, సహాయ అధికారిగా విజయ్ వ్యవహరించారు. తెనాలి యూనిట్ పరిధిలో మొత్తం 1056 ఓట్లు ఉండగా 874 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికల బరిలో రెండు ప్యానల్లు ఉండగా ఒక్కో ప్యానల్ నుంచి 16 మంది చొప్పున రెండు ప్యానల్లో 32 మంది అభ్యర్థులు వివిధ హొదాలలో పోటీ చేసారు. తెనాలి యూనిట్ ప్రెసిడెంట్ అభ్యర్థులుగా మొదటి ప్యానల్లో కె మోహన్ చౌదరి రెండో ప్యానాల్లో వి బిక్షాలు ప్రధానంగా పోటీ చేశారు. పోలింగ్ ప్రక్రియ ముగిసేసరికి మొత్తం 874 పోలైనట్లు అధికారులు తెలిపారు. శనివారం రాత్రి 11 గంటలవరకూ లెక్కింపు ప్రక్రియ కొనసాగింది. మొత్తం ఏడు రౌండ్లు ముగిసేసరికి బిక్షాలు 218 ఓట్ల మెజారిటీతో మోహన్ చౌదరిపై గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించారు. కార్యదర్శిగా ఎం సాయి కుమార్, కోశాధికారిగా డి.పి అనిల్ కుమార్ తో సహా ప్యానెల్ లో వున్న 13 మంది సభ్యులు ప్రతిపక్షాలను క్లీన్ స్వీప్ చేశారు. సహచరులు, సచివాలయ ఉద్యోగులు సమష్టిగా తమ ప్యానెల్ సభ్యులందరినీ గెలిపించారని బిక్షాలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషిచేస్తామని తెనాలి యూనిట్ కోశాధికారి డి.పి అనిల్ కుమార్ తెలిపారు. ఈ ప్యానెల్ మూడేళ్లపాటు కొనసాగుతుందని కార్యదర్శి సాయికుమార్ తెలిపారు. నూతన అధ్యక్షులుగా గెలుపొందిన బిక్షాలును అతని ప్యానల్ ను పలువురు అధికారులు, ఉద్యోగులు, ప్రముఖులు అభినందించారు.

## మూవీ డేట్ ప్రైవేట్ థియేటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవా డ అరవింద బాబు ఆదివారం పట్టణంలోని ఎల్ ఐ సి ఆఫీస్ రోడ్డు వద్ద మూవీ డేట్ ప్రైవేట్ థియేటర్‌ను నూతనంగా చదలవాడ అరవింద బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మూవీ డేట్ ప్రైవేట్ థియేటర్‌ల పెరుగుదలతో సినిమా ప్రేక్షకులకు ఇంటి సమీపంలోనే ఆధునిక సౌకర్యాలతో కూడిన స్క్రీనింగ్ అందుబాటులోకి వస్తున్నా యి. మూవీ డేట్ థియేటర్ డిజిటల్ స్క్రీన్ కంఫర్టబుల్ సీటింగ్‌లు,



సౌండ్ సిస్టమ్‌లతో సిద్ధమైందన్నారు. నరసరావుపేట నియోజక వర్గంలో యువత అభివృద్ధికి, స్థానిక వ్యాపా రాల ప్రోత్సాహానికి ఇలాంటి కొత్త ప్రాజెక్టులు కీలకం. మూవీ డేట్' థియేటర్ ద్వారా మా ప్రాంతంలోని ప్రజలు తమ సొంత ప్రదేశంలోనే ప్రతిష్ఠాత్మక వినోదాన్ని పొందగలరు. తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం ఆధ్వర్యంలో మా నియో జకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగు తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కేర్ ఐఐటి స్కూల్లో నవోదయ పరీక్షల ప్రతిభావంతులకు బహుమతులు

**◆ విద్యార్థులకు బహుమతులు అందించిన ◆ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నవోదయ పరీక్షల ప్రతిభావంతులను ప్రోత్సహించేం దుకు కేర్ ఐఐటీ స్కూల్లో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి నవోదయ పరీక్షల బహుమతి వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నరసరావు పేట శాసనసభ్య లు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని పరీక్ష లో విజయం సాధించిన చిన్నారు లకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువులో శ్రేష్ఠత సాధించడానికి కష్టపడటం స్వచ్ఛమైన పోటీ ద్వారా తమ సామర్థ్యాన్ని నిరూపించుకో వడం చాలా ముఖ్యమని అన్నారు. ఈ రకమైన పోటీ పరీక్షలు విద్యార్థులలో పోటీతత్వాన్ని, ఉత్తమ ప్రదర్శనకు ఆకాంక్షను పెంచుతాయ ని ఇది వారి భవిష్యత్తును రూపొందిం చడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. కేర్ ఐఐటీ స్కూల్‌లో నిర్వహించిన ఈ బహుమతి వితరణ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో చదువుపై ఉత్సాహం మరింత పెరిగే అవకాశం ఉందని ఇటువంటి కార్యక్రమాలు విద్యా రంగం లో సానుకూల ప్రభావాన్ని చూపుతాయ ని తెలి పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ నిర్వాహకు లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదం డ్రులు పాల్గొన్నారు. విజయం సాధించిన చిన్నారులకు అందరూ అభినందాలు తెలిపారు.



# ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ లో కేఎల్ యూ విద్యార్థి ముఖేష్ కు స్వర్ణం




మంగళగిరి, మేజర్ న్యూస్: ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ లో కెఎల్ యూనివర్సిటీ కి చెందిన నేలవల్లి ముఖేష్ స్వర్ణ పతకం సాధించాడు. ఈ నెల 24 నుంచి రాజస్థాన్లోని జైపూర్ లో ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ షూటింగ్ పోటీలు జరుగుతున్నాయి. ఆదివారం రాజస్థాన్ స్టేట్ షూటింగ్ రేంజ్ లో జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగం లో కె ఎల్ యూనివర్సిటీకి ప్రాతినిధ్యం వహించిన నేలవల్లి ముఖేష్ పలువురు అంతర్జాతీయ క్రీడాకారులను వెనక్కి నెట్టి స్వర్ణ పతకం గెలిచాడు. రిలే లో 600 కు గాను 578 పాయింట్లు సాధించి నాలుగో స్థానంలో నిలిచిన ముఖేష్, ఫైనల్ మ్యాచ్ లో మొదటి నుంచే పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి బంగారు పతకం సాధించాడు. పంజాబ్ యూనివర్సిటీకి చెందిన అంతర్జాతీయ క్రీడాకారుడు ఆదిత్య మల్రా రజత పతకం గెలవగా, పంజాబ్ యూనివర్సిటీకే ప్రాతినిధ్యం వహించిన ఒలంపిక్ కాంస్యపతక విజేత సరబ్ జ్యోత్ సింగ్ కాంస్య పతకం గెలిచాడు. ఈ యూనివర్సిటీ గేమ్స్ లో నవంబర్ 27న జరిగిన 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పిస్టల్ టీం విభాగంలో నేలవల్లి ముఖేష్, తనిష్క్ మురళీధర్ నాయుడు, నాగ సాయి తరుణ్ లతో కూడిన కె ఎల్ యూనివర్సిటీ టీం రజత పతకం సాధించింది. స్వర్ణ పతకం సాధించిన ముఖేష్ ను రాష్ట్ర రైఫిల్ అసోసియేషన్ కార్యదర్శి డి. రాజకుమార్, కేఎల్ యూనివర్సిటీ స్పోర్ట్స్ విభాగం డీన్ హరి కిషోర్, పి డీలు గౌతం, శ్రీహరి తదితరులు అభినందించారు.

# ఎన్నీఆర్ఎం విద్యార్థులకు అభినందన వెల్లువ



తెనాలి, మేజర్ న్యూస్ :గుంటూరు ఎన్జీవో కళ్యాణమండపంలో కెఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ సంస్థ వారు ఇండియన్ రాజ్యాంగ దినోత్సవంసందర్భంగా నిర్వహించిన పోటీల్లో తెనాలి ఎన్సీఆర్ఎం పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. విద్యార్థులకు ఆన్లైన్ లో చిత్రలేఖనం, క్విజ్, డిబేట్ పోటీలు నిర్వహించారు. చిత్రలేఖనంలో 250 మంది పోటీల్లో పాల్గొనగా తెనాలి మారిసుపేటలోని ఎన్సీఆర్ఎం తెనాలి విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ నగదు బహుమతులు, ప్రశంసా పత్రము, మొమెంటు గెలుచుకున్నారు. బహుమతి ప్రదానోత్సవ సభకు ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. సభకు రిటైర్డ్ డీఎస్పీ కె రవికుమార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పిల్లి సుజాత, ఆర్మీ రిటైర్డ్ అధికారి ఏసుదాసు, రాజేశ్వరరావు, వివేకానంద, వికేసి పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్ రావు, నాగార్జున ఐఏఎస్ అకాడమీ రవీంద్రబాబు, తెనాలి సబ్ రిజిస్ట్రార్ బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు బహుమతులు అందుకున్న విద్యార్థులను ఆదివారం తెనాలిలో పలువురు అభినందించారు. చిత్రలేఖన ఉపాధ్యాయులు బెల్లంకొండ వెంకట్, విద్యార్థులనుద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పఠాన్ కరీముల్లా మాట్లాడుతూ ప్రథమ బహుమతి రూ. 5 వేలు, ద్వితీయ బహుమతి రూ. 4 వేలు, తృతీయ బహుమతి రూ. 3 వేలు, కన్సోలేషన్ వెయ్యి రూపాయలు చొప్పున ఇద్దరు విద్యార్థులు బహుమతులు సాధించటం అభినందనీయమన్నారు. పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రశంసించారు.

# మధుమేహం పట్ల అప్రమత్తంగా ఉండాలి
## డాక్టర్ పి.నటరాజ న్యూరాలజిస్ట్




గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ : మధుమేహం గలవారు రక్తంలో షుగర్ శాతాన్ని నియంత్రణలో ఉంచుకోవడంతో పాటు, మధుమేహం కాంప్లికేషన్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ నటరాజ. పి అన్నారు .ఆదివారం ఉదయం స్థానిక బ్రాడీపేట లోని ఎన్ .హెచ్ .ఓ .సమావేశ మందిరంలో సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహించిన మెదడు నరము ల వ్యాధులపైశాస్త్రీయ అవగాహన సభ – ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ నటరాజ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు .సభకు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ టి సేవ కుమార్ అధ్యక్షత వహించారు. డాక్టర్ నటరాజ ప్రసంగాన్ని కొనసాగిస్తూ మధుమేహ బాధితుల రక్తంలో షుగర్ శాతంలోని అసాధారణతలు మెదడు, నరముల కణజాలంలో, కణ త్వచాలలో అనేక సాధారణ మార్పులకు కారణమవుతాయన్నారు. మెదడు, నరాల కణాలపై ఉండే కణత్వచం దెబ్బతిని న్యూరోపతికి కారణమవుతుంద న్నారు. రక్తనాళాల్లో మార్పులు వచ్చి పక్షవాతంకు దారితీస్తాయి అన్నారు.సభాధ్యక్షులు డాక్టర్ టి .సేవ కుమార్ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఉచిత వైద్య సలహా శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆరోగ్యవంతమైన ప్రజలే కుటుంబానికి ,రాష్ట్రానికి, దేశానికి వెన్నెముక వంటి వారన్నారు . మానవత స్వచ్ఛంద సేవా సంస్థమెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి .ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు వ్యాధి బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సభనంతరం డాక్టర్ నటరాజ మెదడు నరముల బాధితులను పరీక్షించి ఉచిత వైద్య సలహాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దంత వైద్య నిపుణులు డాక్టర్ చల్లా చైతన్య, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మేకల రామారావు ,చావా శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా మహసభ ను జయప్రదం చేయాలి



సమావేశం లో మాట్లాడుతున్న హుస్సేన్

దాచేపల్లి మేజర్ న్యూస్: పల్నాడు జిల్లా సిపిఐ సర్వ సభ్య సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం నగర పంచాయితీ దాచేపల్లి లోని సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం ప్రతిపాటి వెంకట నాగరాజు అధ్యక్షతన జరిగింది నారాయణపురం లోని పార్టీ కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ డిసెంబర్ 4వ తేదీన దాచేపల్లి లోని మందపాటి నాగిరెడ్డి కమ్యూనిటీ హాలులో ఉదయం 10 గంటలకు జిల్లా పార్టీ సాధారణ సమావేశం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 3:00 గంటలకు జిల్లా కౌన్సిల్ సమావేశం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ సభ్యులు హాజరవ్వాలన్నారు ప్రజా సమస్యల మీద నిరంతరం పోరాడేది కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ఈ సాధారణ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ,జిల్లా ఇన్చార్జి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు అక్కినేని వనజ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, మండల కార్యదర్శి కొమెర వెంకట్రావు, యడ్ల భాస్కర్, ఎం సర్వయ్య ,ఆనంద్ కుమార్, రామయ్య, టి సత్యనారాయణ, బుర్రి కృష్ణారెడ్డి, వేముల వెంకటరెడ్డి, లంకా శాంతి తదితరులు పాల్గొన్నారు.

# పలు ప్రాంతాలలో కమిషనర్ పర్యటన



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :నగరంలో అభివృద్ధి పనులు నిర్వహించిన అనంతరం నిర్మాణ వ్యర్థాలను సంబంధిత కాంట్రాక్టర్ తొలగించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం కమిషనర్ పెదపలకలూరు, రత్నగిరి కాలని, అరండల్ పేట తదితర ప్రాంతాలలో పర్యటించి అభివృద్ధి పనులను సదరు ప్రాంతాలలో పారిశుధ్య పనులను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యల పై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ పెద పలకలూరు, రత్నగిరి కాలనీ మరియు అరండల్ పేటలలో పర్యటించి, సదరు ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న సైడు కాలువలు మరియు రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని, పనులు జరుగు సమయంలో ఎమినిటి కార్యదర్శులు పనులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనులు పూర్తైన అనంతరం నిర్మాణ వ్యర్థాలను పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ తప్పని సరిగా తొలగించేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. అభివృద్ధి పనులు పూర్తైన తరువాత వ్యర్థాలను అక్కడే వదిలేస్తున్నారని ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని, సదరు వ్యర్థాల వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం సదరు ప్రాంతాలలో పారిశుధ్య పనులను తనిఖీ చేసి, డోర్ టు డోర్ చెత్త సేకరణ నూరు శాతం తడి పొడి చెత్తలుగా విభజించి జరగాలన్నారు. మధ్యాహ్నం పూట తప్పనిసరిగా సైడు కాలువలను శుభ్రం చేయించాలని, సైడు కాలువలు శుభ్రం చేయుటకు ఆక్రమణలు ఏమైనా అడ్డుగా ఉంటే వాటిని తొలగించి, కాలువలను శుభ్రం చేయించాలన్నారు. ప్రజలు వ్యర్థాలను కాలువల్లో మరియు రోడ్ల పై వేయకుండా తడి పొడి వ్యర్థాలుగా విభజించి నగర పాలక సంస్థ పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని తెలియచేశారు. పర్యటనలో పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాలు ఇప్పిస్తానని డబ్బులు వసూల్



తాడికొండ మేజర్ న్యూస్ : మండలంలో నివేశ స్థలాలు ఇప్పిస్తామని కొంతమంది దళారులు రంగంలోకి దిగారని, వారి నుండి ప్రజలు తెలివిగా అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ కే మెహర్ కుమార్ కోరారు.కొంతమంది దళారులు ప్రజల వద్ద నుండి నివేశస్థలాన్ని ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేస్తున్నారని తమ వద్దకు ఫిర్యాదులు అందాయని,అటువంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు. ఇప్పటివరకు ప్రభుత్వం నివేశ స్థలాల కొరకు ఎటువంటి నోటిఫికేషన్ ఇవ్వలేదని నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే ప్రజలకు తెలియపరిచి ప్రభుత్వ రూల్స్ ప్రకారం అర్హులైన అభ్యర్థులు నుండి దరఖాస్తులు స్వీకరించి మధ్యవర్తులు దళారులు ప్రమేయం లేకుండా అర్హులైన వారందరికీ నివేశ స్థలాలు అందజేస్తామని ఎవరు దళారులను చూసి మోసపోవద్దని ఆయన కోరారు. అదేవిధంగా స్థలాల కొరకు సచివాలయాలు చుట్టూ, నాయకులు చుట్టూ, దళారుల చుట్టూ,తిరగవలసిన పని లేదన్నారు.

# మద్యం దుకాణాలు తనిఖీ



వినుకొండ మేజర్ న్యూస్ :ఈ రోజు ఈపూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వున్న మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మద్యం సీసాలను ఏపిబిసిఎల్ డిపో టి.పి. లతో వెరిఫై చేసి పరిశీలించి వివరాలు గుర్తించడం జరిగింది. రొంపిచర్ల మండలం రొంపిచర్ల లోని త్రికోటేశ్వర వైన్స్, నీలకంటేశ్వర వైన్స్, ఆరెపల్లి లోని శ్రీలక్ష్మి వైన్స్ లను ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. దీనికి ముందుగా డెకొయ్ ఆపరేషన్ లు చేసి సదరు మద్యం దుకాణాలలో విక్రయిస్తున్న మద్యం ధరలు నిర్ధారించుకోవడం జరిగింది.మద్యం దుకాణాలు యందు మద్యం అమ్మకాలు"ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్" ద్వారా జరిగేలా చూడడం జరుగుతుంది.అలాగే గ్రామాలలో కల్తీ మద్యం, నకిలీ మద్యం, కల్తీ కల్లు, నాటు సారాయి మరియు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు ద్వారా చైతన్యం కల్పించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఈపూర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈపూర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నాటు సారాయి, కల్తీ మద్యం, నకిలీ మద్యం, గంజాయి తదితర మాదకద్రవ్యాలు మరియు కల్తీ కల్లు గురించి ఎలాంటి సమాచారం వున్నా తమకు తెలుపవలసిందిగా, తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, అలాగే మద్యం వినియోగదారులు మద్యం కొనుగోలు సమయంలో అప్రమత్తంగా ఉండి కొనుగోలు చేసిన మద్యం పట్ల ఎలాంటి సందేహం వున్నా, అనుమానం కలిగినా వెంటనే తమకు తెలియచేయాలని తెలిపారు. మద్యం దుకాణాల మీద పర్యవేక్షణ కోసం "ఎక్సైజ్ ఐ" యాప్ ద్వారా సిబ్బంది కి విధులు కేటాయించడం జరుగుతుందని,అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో మద్యపానం చేయడం చట్ట రీత్యా నేరము అని, చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండాలని తెలిపారు.

# సర్వే నెపంతో కొత్త వ్యక్తులు హల్చల్
## అడ్డుకున్న గ్రామస్తులు,వెనుదిరిగిన సర్వే బృందం

తాడికొండ మేజర్ న్యూస్: నియోజకవర్గం లోని తాడికొండ గ్రామంలో సర్వే నెపంతో కొంతమంది నూతన వ్యక్తులు ఒక బృందంగా ఏర్పడి గ్రామంలో తిరిగి హల్చల్ చేస్తుండటంతో గ్రామస్తులు, రైతులు వారిని అడ్డగించారు.వివరాలలోకి వెళ్తే తాడికొండ గ్రామంలో శనివారం నాడు కొంతమంది నూతన వ్యక్తులు సర్వే పేరుతో గ్రామస్తుల వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తుండటంతో అనుమానం వచ్చిన రైతులు వారిని నిలదీశారు.మీరు ఎక్కడి నుంచి వచ్చారు మీ కార్యాలయ వివరాలు ఏమిటి అని అడగ్గా, ఢిల్లీ కేంద్రంగా ఉన్న పాపులేషన్ కౌన్సిల్ కన్సల్టింగ్ లిమిటెడ్ కంపెనీ నందు కేవలం మేము ఉద్యోగస్తుల మేనని వారు తెలియజేశారు.గ్రామ అధికారుల అనుమతి లేకుండా ఈ సర్వే నిర్వహిస్తూ ఉండటంతో రైతులు గ్రామస్తులు వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తులు ఆగ్రహావేశాలతో ఉండటంతో సర్వే బృందం వెనుదిరిగింది. ప్రజలు ఈ రహస్య సర్వే గురించి పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

## వెల్దుర్తిలో గంజాయి హ్యాష్ ఆయిల్ రవాణా రాకెట్ బట్టబయలు



◆ ఐదుగురు అరెస్ట్ ◆ మీడియా సమావేశంలో డీఎస్పీ జగదీష్

**వెల్దుర్తి, మేజర్ న్యూస్:** వెల్దుర్తి మండలం, మండాది గ్రామ శివారులో గంజాయి హ్యాష్ ఆయిల్ విక్రయిస్తున్న రాకెట్‌ను పోలీసులు గుర్తించి ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. దాడిలో మొత్తం 494 గ్రాముల హ్యాష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల సమాచారం ప్రకారం నిందితులు రమణి అరవింద్, షేక్ నాగుల్ షరీఫ్, షేక్ నజీర్, పఠాన్ సిరాజ్ ఖాన్, షేక్ సలీం ఓడిశా రాష్ట్రం నుంచి హ్యాష్ ఆయిల్‌ను కొనుగోలు చేసి వెల్దుర్తి పరిసర ప్రాంతాల్లో యువతకు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ఇటీవలి రోజులుగా యువతలో మాదక ద్రవ్యాల వ్యసనం పెరుగుతుండడంతో ప్రత్యేక దాడులు చేపట్టిన పోలీసులు ఈ గ్యాంగ్‌ను పట్టుకోవడంలో సఫలమయ్యారు. కేసు నమోదు చేసిన పోలీసులు శ్రేణిలోని ఇతర నెట్‌వర్క్‌లను కూడా గుర్తించే దిశగా దర్యాప్తును కొనసాగిస్తున్నారు. ఈ ఆపరేషన్‌ను డీఎస్పీ జగదీష్ పర్యవేక్షించగా, మాదక ద్రవ్యాల అరికట్టడంలో పోలీసులు మరింతంగా చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ప్రాంత ప్రజలు ఇటువంటి ఘటనలు నిరోధించడానికి పోలీసులకు సహకరించాలని తెలిపారు.

## టిడిపి మండల పరిశీలకులు వెంకట కోటయ్య సందర్శన



**మాచవరం, మేజర్ న్యూస్ :**మాచవరం మేజర్ పంచాయతీలోని మాచవరం మండల క్లస్టర్ ఇంచార్జ్ ఎడ్లపల్లి రామారావు స్వగృహము నందు టిడిపి మండల పరిశీలకులు వెంకట కోటయ్య టిడిపి నాయకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా టిడిపి మండల బూత్ పరిశీలకులు వెంకట కోట మాట్లాడుతూ బూత్ నెంబర్ 143 ,168 ,108, లను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రి కల్చర్ మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్, మండల క్లస్టర్ ఇంచార్జ్ యమని రామారావు, టిడిపి మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు, మాచవరం మాజీ ఎంపీటీసీ చల్లపల్లి నరసింహారావు, టిడిపి ఎస్సీ నాయకులు సైదల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## బాలోత్సవంలో తిరుమల ఆక్స్ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** బాలోత్సవంలో భాగంగా పిడుగురాళ్ల పట్టణంలోని తిరుమల ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ కనబరిచారు. నరసారావుపేట లోని ఎస్ఎన్ కాలేజీలో జరిగిన ఆటలు పోటీల్లో ఆదివారం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇందులో ఎనిమిదోవ తరగతి చదివే కాకరపర్తి జగదీష్ విద్యార్థి సైంటిఫిక్ ఎక్స్ ఫర్ మెంట్ , ఆధునిక వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి ఎలా సాధించవచ్చు అనే అంశంపై నిర్వహించిన ప్రాజెక్టు కు జిల్లా ద్వితీయ బహుమతి సాధించాడు. అలాగే సీనియర్ కథలు చెప్పడంలో లాస్య రెండో బహుమతి సాధించింది. సీనియర్ పాటల పోటీల్లో పూజిత కూడా రెండో స్థానాన్ని సాధించింది. అమర్ నరేంద్ర సీనియర్ పాటలు పోటీలో మెరిట్ సర్టిఫికెట్ సాధించాడు. జూనియర్ తెలుగు పద్యాల విభాగంలో యశస్వి రెండోవ ప్రైజ్ సాధించింది. హ్యాండ్ రైటింగ్ విభాగంలో సత్య గౌతమి మూడో బహుమతి సాధించింది. మైండ్ షోలో 12 మంది విద్యార్థులు మూడో బహుమతి సాధించారు. పల్నాడు జిల్లా స్థాయిలో జరిగిన ఈ ఆటల పోటీల్లో విద్యార్థులు బహుమతులు సాధించడం పట్ల తిరుమల ఆక్స్ ఫర్డ్ స్కూల్ డైరెక్టర్ బొల్ల గిరిబాబు, ప్రిన్సిపల్ నరేష్, ఉపాధ్యాయుని ఉపాధ్ పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అన్యాయంగా మర్డర్ కేసులో పిన్నెల్లి సోదరులను ఇరికించి చేయని ఘటనకి జైలుకు పంపిస్తున్నారు

### – మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** అన్యాయంగా మర్డర్ కేసులో ఇరికించడమే కాకుండా.. కోర్టులను కూడా ప్రభావితం చేస్తూ.. ఈరోజు చేయని ఘటనకి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నీ వారి సోదరులు వెంకటరామిరెడ్డి ని జైలుకు జైలుకు పంపిస్తున్నారు. ఈ రోజున మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి పత్రికా ప్రకటన చూశాను పాపం పండింది పిన్నెల్లి సోదరులకు అందుకే జైలుకు పోతున్నారని, చాలా దురదృష్టకరం ఇటువంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయటం అన్నారు గురజాల మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి ఈ మేరకు ఒక ప్రకటనలో తెలిపారు. పల్నాడు ప్రాంతం 1983 నుంచి ఎంతో రాజకీయం చూసింది. బాంబు దాడులు, మర్డర్లు, రిగ్గింగులు, నక్సలిజాన్ని చూశారు. కొన్ని గ్రామాల్లో ఆధిపత్య పోరు కొరకు ఒక పార్టీ వారు ప్రత్యర్థి పార్టీ వారిని మర్డర్ చేసిన దాఖలాలు కూడా కొన్ని గ్రామాల్లో ఉన్నాయి. లేవని అనటల్లా.. అటువంటి సంఘటనల్లో చేసిన వారిని కాకుండా.. ఆ గ్రామాల్లో ఉన్న తెలుగుదేశం కావచ్చు, ఆరోజు ఉన్న కాంగ్రెసు కావచ్చు ముఖ్యమైన నాయకులను కేసుల్లో పెట్టేవారు. కానీ ఈ నాలుగైదు నెలల క్రితం వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలో జరిగిన హత్య కేసులో చనిపోయిన వారు తెలుగుదేశం పార్టీ, చంపిన వారు తెలుగుదేశం పార్టీ మొట్టమొదటిసారి ఈ ప్రాంత చరిత్రలో ఒకే పార్టీ వాళ్ళు, ఒకే పార్టీ వాళ్ళను చంపుకున్నా.. ప్రత్యర్థి పార్టీ వైసీపీ ముఖ్యమైన నాయకులు రామకృష్ణారెడ్డి నీ,వెంకటరామిరెడ్డిని కేసుల్లో పెట్టడం వాస్తవం, కేవలం పరువు పోతుంది. ఎమ్మెల్యే రాజీ చేయలేకపోయాడు, నవ్వుకుంటారు, అబాస్ ఫాలో అవుతారు, ముఖ్యమంత్రి దగ్గర రాష్ట్రంలోని బ్రహ్మారెడ్డి



రాజీ చేయలేక పోయాడు రెండు వర్గాలకి, ఆదిపత్య పోరుకొరకు, వెంకటే శ్వర్లు అలియాస్ ముద్దయ్య అనే వ్యక్తిని, సర్పంచి పదవిని ఆశిస్తున్న వెంకట్రామయ్య మర్డర్ చేయటం నిజం, ఎవరు వెళ్లినా ఆ గ్రామంలో బచ్చాని అడిగినా చెబుతాడు జరిగిన వాస్తవం, మరి నువ్వు రాజీ చేయలేక, నీకు చేతకాక, నీవు చేతులెత్తేసీ, తెలుగుదేశం పార్టీ ఐ కమాండ్ లో మీ పరువు పోతుందని, నియోజకవర్గంలో జిల్లాలో కప్పిపుచ్చటానికి, ఇది రామకృష్ణారెడ్డి చేశాడు, వెంకటరామిరెడ్డి చేశాడని అన్యాయంగా కేసులు పెట్టారు. సరే కోర్టుకు వెళ్ళాం, మా ప్రయత్నం మేము చేసాం, కొన్ని నెలలు రిలీఫ్ వచ్చింది. ఈరోజు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. కచ్చితంగా పిన్నెల్లి సోదరులు హాజరవుతారు. చట్టపరంగా మా పోరాటం చేస్తాం అన్నారు.

## ఎన్.ఎం.ఎం.ఎస్ గ్రాండ్ మోడల్ టెస్ట్ కు విశేష ఆదరణ




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్.ఎం.ఎం.ఎస్ గ్రాండ్ మోడల్ టెస్ట్ కు 780 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరైనట్టు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఆదివారం గుంటూరులోని ఏ.సి కళాశాల ప్రాంగణంలో మానవత కార్యదర్శి కె. సతీష్ నేతృత్వంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించిన ఎన్.ఎం.ఎం.ఎస్ గ్రాండ్ మోడల్ టెస్ట్ కు జిల్లాలోని పలు మున్సిపల్, జిల్లా పరిషత్, మండల పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల నుండి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు హాజరైనారు.సంస్థ కార్యదర్శి కె. సతీష్ ప్రసంగిస్తూ ఎన్.ఎం.ఎం.ఎస్ సెప్టెంబర్ 1వ తేదీ నుండి ప్రతి ఆదివారం ఏ.సి కళాశాల నందు ప్రత్యక్ష శిక్షణా తరగతులు మరియు ప్రతిరోజు 2 గంటల పాటు ఆన్లైన్ లో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు దిగ్విజయంగా ముగింపు దశకు వచ్చిన నేపథ్యంలో నేడు గ్రాండ్ మోడల్ టెస్ట్ నిర్వహించడం జరిగినది. భారీ సంఖ్యలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థులకు ఎన్.ఎం.ఎం.ఎస్ కోచింగ్ మెటీరియల్ ఉచితంగా అందజేసిన వి.జి.ఎస్ పబ్లిషర్స్ అధినేత ఎస్. రామారావుకి, అసెంబ్లీ హాల్ సమకూర్చిన ఏ.సి కళాశాల యాజమాన్యానికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ జి. ఎసురత్నం ప్రసంగిస్తూ చిన్న వయస్సులోనే విద్యార్థులను పోటీ పరీక్షలకు తీర్చి దిద్దేలా మానవత నిర్వహిస్తున్న ఎన్.ఎం.ఎం.ఎస్ ద్వారా పొందుతున్న శిక్షణ రేపు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ప్రజా ప్రయోజనార్థం మానవత లాంటి సంస్థలు చేపడుతున్న బహుముఖ కార్యక్రమాలలో ప్రజలు, ప్రభుత్వాలు భాగస్వామ్యం కాగలిగితే విస్తృత ప్రయోజనాలను అందించగలమన్నారు. బాల బాలికలు చిన్నతనం నుండే లక్ష్యాలను నిర్దేశించుకొని ఆ దిశగా కృషి చేస్తే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు.ఏ.సి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. మోజెస్ ప్రసంగిస్తూ మానవత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్.ఎం.ఎం.ఎస్ శిక్షణా తరగతులకు ఏ.సి కళాశాల వేదిక కావడం ఆనందదాయకమని, చదువును కొంటున్న నేటి రోజుల్లో నిబద్ధతతో ఉచితంగా ఎన్.ఎం.ఎం.ఎస్ శిక్షణా తరగతులు నిర్వహించిన మానవతకు అభినందనలు తెలియజేశారు. మానవత చైర్మన్ పావులూరి రమేష్ ప్రసంగిస్తూ గత ఏడాది తాము నిర్వహించిన ఎన్.ఎం.ఎం.ఎస్ శిక్షణా తరగతులకు హాజరైన విద్యార్థులలో దాదాపు 80 మంది ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్షిప్ కు ఎంపికైనట్లు, ఈ ఏడాది శిక్షణా తరగతులకు హాజరవుతున్న 500 మందికి పైబడిన విద్యార్థుల్లో కనీసం 150-200 మంది ఎన్.ఎం.ఎం.ఎస్ కి ఎంపిక కాగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమ ప్రారంభంలో క్వాడిస్టర్ సాఫ్ట్వేర్ కంపెనీ వ్యవస్థాపకులు బండి శ్రీహరి ఎన్.ఎం.ఎం.ఎస్ మోడల్ పేపర్ ను ఆవిష్కరించి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానవత సభ్యులు కోట శ్రీనివాస్, టీవీ సాయిరాం, వి. బాలకృష్ణ చౌదరి, చావా లక్ష్మీ సామ్రాజ్యం, పావులూరి చిన్న సుబ్బారావు, కె. అరుణాచలం, అధ్యాపక సిబ్బంది జి. ప్రకాష్, బి. మంగా రావు, ఆదినారాయణ, రెహమాన్, జగదీష్, లక్ష్మి, శ్రీనివాస రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి నడకే ప్రధానం

### -ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే క్రమం తప్పకుండా వాకింగ్ చేయటాన్ని విధిగా అలవాటు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు.ది మంగళగిరి ఎకో పార్క్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎయిమ్స్ వైద్యశాల సమీపాన గల ఎకో పార్క్ లో ఆదివారం వన సమారాధన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆలేటి పూర్ణ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ...నేడు మారుతున్న జీవన విధానంలో వాకింగ్ చేయటాన్ని అశ్రద్ధ చేయకూడదన్నారు. వాకర్స్ సౌకర్యార్థం కావాల్సిన అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని తీర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు గంజి చిరంజీవి మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చక్కటి వాతావరణం లో వన సమారాధన నిర్వహించుకోవడం సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. ది మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అవ్వారు కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి శంకర్ రెడ్డి లు మాట్లాడుతూ 1994లో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. ఆరోగ్య సంరక్షణకు నిత్యం విధిగా వాకింగ్ చేయాలని అన్నారు. త్వరలో వాకింగ్ పోటీలను, నిర్వహించాలన్న ఆలోచన ఉందని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ది మంగళగిరి ఎకో పార్క్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులుగా ఉప్పు శివాజీ ని ఎన్నుకున్నారు. అనంతరం ది మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లో ఇటీవల ఎన్నుకోబడిన నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో పూర్వపు కమిటీ సభ్యులను, నూతన కార్యవర్గాన్ని, సీనియర్ వర్కర్స్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం నేచర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోనూ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చంద్రకవి దుర్గారావు, సహాయ కార్యదర్శులు జంజనం వెంకట సాంబశివరావు, బాణాల నాగేశ్వరరావు, కోశాధికారి నేరెళ్ల లక్ష్మణరావు, జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు తిరుమల శెట్టి కొండలరావు, కార్యవర్గ సభ్యులు షేక్ సుభాని, కుక్కమళ్ళ ప్రభాకర్, ఎస్ ఏ షరీఫ్, కలిగిరి శ్రీరాములు, రుద్రు మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అదరహో బాలల పండుగ

## ఉత్సాహంగా రెండో రోజు మంగళగిరిలో బాలల దినోత్సవం







**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి – తాడేపల్లి బాలోత్సవం మూడవ పిల్లల పండగ మంగళగిరి పట్టణంలోని అరవింద మోడల్ స్కూల్లో ఆదివారమైన రెండో రోజు కొనసాగింది. క్విజ్, స్వచ్ఛ తెలుగు, తెలుగులో ఉపన్యాసం, మట్టితో బొమ్మలు, ఇంగ్లీషులో ఉపన్యాసం, జానపద నృత్యాలు, శాస్త్రీయ నృత్యాలు, లఘు నాటిక లు, ఏకపాత్రాభినయం, దేశభక్తి గీతాలు, కోలాటం జరిగాయి. వివిధ పాఠశాలల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. వారితోపాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు. బాలలు ప్రదర్శిస్తున్న ప్రతి ఈవెంట్ ను ఆదరించారు. ఏకపాత్రాభినయంలో బాలలు అనేక దేశభక్తికి సంబంధించిన, విప్లవకారులకు సంబంధించిన పాత్రలను అద్భుతంగా ప్రదర్శించారు. కోలాటాలు, నృత్యాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని అమరావతి బాలోత్సవం రాష్ట్ర కన్వీనర్ పి మురళీకృష్ణ, రాష్ట్ర బాధ్యులు పి ఐజాక్ న్యూటన్, మంగళగిరి,తాడేపల్లి బాలోత్సవం మూడో పిల్లల పండగ గౌరవాధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరావు, అధ్యక్షులు వివి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆర్ శాంతి రెడ్డి, కోశాధికారి గాదె సుబ్బారెడ్డి, కార్యదర్శులు పి రాజశేఖర్, షేక్ బాజీ సైదా, సిహెచ్ వి రాధాకృష్ణ, సింహాద్రి సుమ, గౌరవ సలహాదారులు వల్లభనేని వాణి, వి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ టీచర్ ఎస్ బాలకృష్ణ, ఉపాధ్యక్షులు ఎం విజయ మోహన్ రావు తదితరులు పర్యవేక్షించారు.



# అక్కను వేధించాడని... బావను చంపేశారు

- నిందితులు ముగ్గురూ ఇంటర్ విద్యార్థులే
- కుటుంబ కలహాల నేపథ్యంలో సాంబశివరావు అనే యువకుడుని హత్య
- అడ్డువచ్చిన తల్లిపై కూడా దాడి
- తల్లి కృష్ణకుమారి జిజిహెచ్ లో చికిత్స పొందుతూ మృతి
- ఉలిక్కిపడిన ధూళిపాళ్ళ గ్రామం
- చాగల్లు వద్ద దొరికిన నిందితులు, స్థానికుల దేహశుద్ధి, పోలీసులకు అప్పగింత


సత్తెనపల్లి, మేజర్ న్యూస్ : అక్కను వేధించి, విడాకులు ఇచ్చాడని కక్ష పెంచుకొని, ఇంటర్ చదువుతున్న విద్యార్థి తన స్నేహితులతో కలిసి ఇంట్లోకి చొరబడి బావను గొంతు కోసి కిరాతకంగా చంపేశారు. అడ్డువచ్చిన మృతుని తల్లి పై కూడా దాడి చేశారు. ఆమె గుంటూరులో చికిత్స పొందుతూ మృతి చెందింది. పట్టపగలే హత్య చేయటం, నిందితులు ముగ్గురు ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులలే కావడం సమాజం దిగ్భ్రాంతి చెందాల్సిన విషయం. అక్క కళ్ళలో ఆనందం కోసం 17 ఏళ్ల వయసులో ముగ్గురు విద్యార్థులు జంట హత్యలు చేయడంతో ధూళిపాళ్ళ గ్రామం ఉలిక్కిపడింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..





మృతులు తల్లి కొడుకులు

### ఇంట్లోకి చొరబడి గొంతు కోసి...



ధూళిపాళ్ళ గ్రామానికి చెందిన దుప్పలపూడి సాంబశివరావుకు ( 36) చిలకలూరిపేటకు చెందిన చెరుకూరి సాహితి తో రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు రావడంతో ఆరు నెలల క్రితం సాహితికి విడాకులు ఇచ్చాడు సాంబశివరావు.బావ సాంబశివరావు పై కక్షను పెంచుకున్న బామ్మర్ది చెరుకూరి రోహిత్ అతని స్నేహితులు సాతులూరి రవికుమార్, షేక్ జావీద్ అస్లాం,తో కలిసి బావను ఇంట్లోకి చొరబడి గొంతు కోసి దారుణంగా హత్య చేశారు. అడ్డువచ్చిన తల్లి కృష్ణకుమారి( 57) పై కూడా దాడి చేశారు ఆమె ను మొదట సత్తెనపల్లి ప్రభుత్వాసుపత్రికి అనంతరం గుంటూరు వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది.

### చాగల్లు వద్ద దొరికిన నిందితులు

పట్టపగలే హత్య జరగడంతో యువకులు స్థానికులు కంటపడడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పారిపోతున్న యువకుల ను నెకరిల్లు మండలంలోని చాగల్లు గ్రామం వద్ద స్థానికులు వెంబడించి పట్టుకుని యువకులను దేహశుద్ధి చేసారు. సమాచారం అందుకున్న పోలీసులు నిందితులను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. హత్యలో పాల్గొన్న ముగ్గురు యువకులు మైనర్లు కావడం విశేషం. తన అక్కను విడాకులు ఇచ్చి హింసించడంతోనే తాను హత్య చేసినట్లు పోలీసులు ముందు ఒప్పుకున్నట్లు సమాచారం.పట్టపగలు దారుణ హత్య జరగడంతో ఒక్కసారిగా గ్రామంలో ప్రజలు ఉలిక్కిపడ్డారు. జరిగిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని రూరల్ సి ఐ తెలిపారు.



# అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి టీడీపీ నేత చప్పిడి రాము ఆర్థిక సాయం



**కారంపూడి మేజర్ న్యూస్ :** కారంపూడి పట్టణంలోని సినిమా హాల్ సెంటర్లో నివసిస్తున్న చల్ల అంజయ్య (65) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి నేత చప్పిడి రాము మృతుని కుటుంబానికి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. టిడిపి నేత చప్పిడి రాము కార్యకర్త కుటుంబానికి అండగా ఉండాలని ఉద్దేశంతో అందుబాటులో లేకపోయినా చప్పిడి రాము యువసేన ఆధ్వర్యంలో స్నేహితులతో కలిసి నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ గంజాయిని సహించేది లేదన్న బొల్లాపల్లి ఎస్సై



**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గం లోని బొల్లాపల్లి మండలం లో బొల్లాపల్లి అడవి ప్రాంతంలో అక్రమంగా గంజాయి పంట సాగు చేస్తున్నారన్న అనుమానంతో బొల్లా పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సై మూడు డోను కెమెరాలతో నిగా వేయటం జరిగింది పేకాట అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండే విధంగా నిఘా వేయడం జరిగింది అలాంటివి ఎక్కడైనా జరిగిన తనుకు చెప్పాలని ఎస్సై కోరారు.

# జిల్లా కురుబ యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా "యారాశి"



**మాచవరం మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కురుబ యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మాచవరం మండలం గంగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకులు యారసి నరేంద్రను ఎంపిక చేశారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ సమక్షంలో, జిల్లా అధ్యక్షులు మర్రి వెంకట సత్యనారాయణకు ఇరువురికి ప్రమాణ స్వీకారం చేయించారు. యారాశి నరేంద్ర మాట్లాడుతూ కురుబ యాదవ సంఘం ఉపాధ్యక్షుడు గా నా బాధ్యతను సక్రమగా నిర్వహిస్తానని, నాకు ఈ పదవి రావటానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగిరెడ్డిపాలెం సీనియర్ టిడిపి నాయకులు, మండల బీసీ నాయకులు కళ్ళం అప్పారావు, గంగిరెడ్డిపాలెం వార్డ్ మెంబర్ వెన్నగిరి. బాలకృష్ణ, గంగిరెడ్డిపాలెం గ్రామ తెలుగు యువత మదిర అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జీవీ కృష్ణారావు వర్ధంతి సభ

గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్: అమరజీవి జీవి కృష్ణారావు తొమ్మిదవ వర్ధంతి సభ సోమవారం స్థానిక సంగడిగుంట, రేగుల రాఘవయ్య భవన్లో జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ హమాలీ (ముఠా) ఫెడరేషన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చిన్న ఆంజనేయులు తెలిపారు. స్థానిక రేగుల రాఘవయ్య భవన్లో శనివారం పోస్టర్లు ఆవిష్కరించి వివరాలను వెల్లడించారు. బహిరంగ సభకు సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరుకా నున్నట్లు వెల్లడించారు. జీవీకే మెమోరియల్ ట్రస్ట్ కన్వీనర్ అమ్మిశెట్టి శివ మాట్లాడుతూ ఈ ఏడాది జీవీకే అవార్డు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు చలసాని వెంకట రామారావుకు అందజేయనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు రావుల అంజిబాబు, జి.సురేష్ బాబు, ప్రదీప్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

# కేసానుపల్లి లో ఉచిత వైద్య శిబిరం

## -250 మందికి వైద్య పరీక్షలు



■ రోగి కి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ వనిత



■ వైద్య శిబిరానికి హాజరైన ప్రజలు

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం లోని కేసానుపల్లి గీత గురుకులం పాఠశాల లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అనిశెట్టి సాంబయ్య తెలిపారు. గుంటూరు కు చెందిన ప్రముఖ కార్పోరేట్ హాస్పిటల్ కు చెందిన వైద్యులు, హాస్పిటల్ సిబ్బంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులు ఉచితం గా అందించినట్లు ఆయన తెలిపారు. ఉచిత వైద్య శిబిరానికి సుమారు 250 మంది ప్రజలు హాజరయ్యారని ఆయన తెలిపారు. వారందరికి డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి కావలసిన మందులు అందించారని, వైద్య పరీక్షలు చేయించుకున్న వారిలో అధికం గా బిపి, షుగర్ లే ఉన్నట్లు తెలిందని, వారందరికీ మందులు ఇచ్చి తగు జాగ్రత్తలు తీసుకోవాలసినదిగా డాక్టర్లు వారికి సూచించినట్లు సాంబయ్య తెలిపారు. మరిన్ని పరీక్షలు అవసరమైన వారికి హాస్పిటల్ కి వెళ్లి పరీక్షలు చేయించుకోని తగు డాక్టర్ల సలహాల మేరకు మందులు వాడాలని వైద్యులు వారికి సూచించినట్లు సాంబయ్య తెలిపారు. ఉచిత వైద్య శిబిరం లో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులందరు సహకరించినట్లు ఆయన తెలిపారు.

## సాగర్ టు శ్రీశైలం.. బడ్జెట్ లో లాంచీ టూర్

### ఏయే ప్రదేశాలో చూడొచ్చో తెలుసా



**మాచర్ల మేజర్ న్యూస్ :** ఓవైపు నల్లమల అడవుల అందాలు.. మరోవైపు కృష్ణమ్మ పరవళ్లు.. చుట్టూ ఎటుచూసిన పచ్చని ఎత్తైన కొండల మధ్య పడవ ప్రయాణం అంటే వావ్ అనాల్సిందే.. పచ్చని ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ క్రూజ్ షిప్ జర్నీ చేయాలని ఉందా..? ఏకంగా ఆరు గంటలపాటు కృష్ణానదిలో పడవ ప్రయాణం మరచిపోలేని అనుభూతిని ఇస్తుంది. చుట్టూ పచ్చని కొండలు, నల్లమల అటవీ ప్రాంతంలో పడవలో ప్రయాణిస్తూ ఉంటే ఆ కిక్కే వేరు.. పరవళ్లు తొక్కే కృష్ణా నదిపై నాగర్జున సాగర్ నుంచి శ్రీశైలం మధ్య సాగే లాంచీ సర్వీసు గురించి ఎంత చెప్పినా తక్కువే..నాగార్జున సాగర్ జలాశయం నుండి శ్రీ శైలంకు లాంచీ ప్రయాణం ఎట్టకేలకు నవంబర్ 29 శనివారం నుంచి ప్రారంభం అయింది. నాగార్జున సాగర్ నుండి లాంచీ ప్రయాణంను తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ జీ ఎం మాన్వి లాంచీ స్టేషన్ మేనేజర్ హరితో కలిసి అధికారికంగా ప్రారంభించారు. ఇక నుండి ప్రతి శనివారం లాంచీ ప్రయాణం అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. శనివారం సాయంత్రానికి శ్రీ శైలంకు చేరుకుని ఆదివారం ఉదయం మళ్లీ అక్కడనుండి బయలుదేరి సాయంత్రానికి నాగార్జున సాగర్ కు చేరనుంది. త్వరలో లాంచీ ప్రయాణంలో వచ్చిన ప్రయాణికులకు శ్రీ శైలంలో రూమ్ ఏర్పాట్ల కోసం ఏపీ ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు.

## ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్

### - కళ్యాణం శివ శ్రీనివాసరావు



**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** దేశం పట్ల అవిరళ భక్తి, సమాజం పట్ల బాధ్యత , ప్రజల పట్ల ప్రేమ మెండుగా కలిగిన జనసేన పార్టీ అధ్యక్షులు , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లాంటి నాయకుడితో కలిసి ప్రయాణం చేయటంతో తన జన్మ చరితార్ధకమైందని జనసేన పార్టీ ప్రోగ్రామింగ్ కమిటీ చైర్మన్ , ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావు అన్నారు. నూతనంగా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన కళ్యాణం శివ శ్రీనివాసరావుని శనివారం జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఒక మహోన్నతమైన ఆశయంతో జనసేనని స్థాపించారన్నారు. దేశ సంక్షేమమే జనసేన ప్రధాన లక్ష్యమన్నారు. జనసేన పార్టీలో ఉండటం ప్రతీ ఒక్కరికీ గర్వకారణమన్నారు. కష్టపడిన ప్రతీ ఒక్కరికీ పవన్ కళ్యాణ్ మనసులో ప్రత్యేక స్థానం ఉంటుందని వ్యాఖ్యానించారు. పదవులను ఎంతో బాధ్యతాయుతంగా నిర్వహిస్తామన్నారు. ఈ పదవి ద్వారా తనకు మరింత బాధ్యత పెరిగిందని అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు పునరంకితమవుతామని శివ శ్రీనివాస్ అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో వీర మహిళ కటకంశెట్టి విజయలక్ష్మి మిద్దె నాగరాజు , వడ్డే సుబ్బారావు , ఆనంద్ సాగర్ , సోమి ఉదయ్ , నవీన్ , పసుపులేటి నరసింహారావు, మాదాసు శేఖర్, దాసరి వెంకటేశ్వరరావు, శానం రమేష్ , షర్ఫుద్దిన్ , పులిగడ్డ నాగేశ్వరావు , కన్నా రాజేష్, పోకల కిరణ్ , శ్రీకాంత్ , ఏడుకొండలు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని పనుల కోసం ఐదుగురు డిప్యూటీ కలెక్టర్లు

**గుంటూరు, జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** రాజధాని అమరావతి పనుల నిమిత్తం ఐదుగురు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శనివారం ఆదేశాలు జారీ చేశారు. అమరావతి రాజధాని పనులను వేగవంతం చేయడమే ప్రధాన లక్ష్యంగా అధికారుల విధివిధానాలు ఉంటాయని ఈ సందర్భంగా వారు వెల్లడించారు. బి.గాయత్రీదేవి, కె. లలిత, ఎస్.విజయలక్ష్మి, కె.రాజగోపాలరావు, తిరువీధుల రాధికను పురపాలక శాఖ, పట్టణాభివృద్ధి విభాగంలోని ఏపీ సీఆర్డీఏకి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లుగా నియమించారు.

## రేపటి నుంచి సూర్యలంకలో క్షిపణి పరీక్షలు

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** బాపట్ల మండలం అడవి రెవెన్యూ గ్రామ పరిధిలో సూర్యలంక సముద్రతీరం నందు భారత వైమానిక దళం భూ మి ఉపరితలం నుంచి ఆకాశంలోకి గైడెడ్ ఆయుధాల ప్రయోగ శిక్షణ, పరీక్షలు నిర్వహించనుంది. డిసెంబరు ఒకటి నుంచి 5వ తేదీ వరకు ఆయుధ పరీక్షలు జరుగుతాయని.. బాపట్ల ఆర్డీఓ పి.గ్లోరియా ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ తేదీల్లో ఉదయం 6 నుంచి రాత్రి 10గంటల వరకు రక్షణ మంత్రిత్వశాఖ ది. సీవార్డ్ ఆర్టిలరీ ప్రాక్టీస్ యాక్ట్ 1949.. ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం శిక్షణకు అనుమ తి జారీ చేసిందని చెప్పారు. సూర్యలంక సముద్రతీర ప్రాంత నివాసితులు వై మానిక స్టేషన్వైపు వెళ్లవద్దని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

**తెనాలి, మేజర్ న్యూస్ :**వాకింగ్‌కు వెళ్లిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన వ్యక్తి చికిత్స పొందుతూ మతి చెందాడు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని ఇస్లాంపేటకు చెందిన టి నాగమల్లేశ్వరరావు శనివారం రాత్రి తెనాలి – చందోలు రహదారిపై వెంబడి వాకింగ్‌కు వెళ్లాడు. రహదారిపై జగ్గడిగుంటపాలెం వద్ద అమర్తలూరుకు చెందిన వ్యక్తి బైక్ వేగాన్ని అదుపు చేయలేక నాగమల్లేశ్వరరావును ఢీ కొట్టాడు. తీవ్రగాయాలపాలైన నాగమల్లేశ్వరరావును 108లో తెనాలి వైద్యశాలకు తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు పంపారు. బైక్‌పై ఉన్న వ్యక్తి గాయాలపాలవగా వడ్లమూడిలోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. గుంటూరులో చికిత్స పొందుతూ నాగమల్లేశ్వరరావు ఆదివారం మతి చెందాడు. వైద్యశాల నుండి వచ్చిన సమాచారం మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైలుపట్టాలు వద్ద గుర్తుతెలియని మహిళ మృతి



**తెనాలి, మేజర్ న్యూస్ :**తెనాలి రైల్వే స్టేషన్ ఉత్తర క్యాబిన్ సమీపంలో సుమారు 60 ఏళ్ల వయసు ఉన్న గుర్తు తెలియని వద్దురాలి మతదేహాన్ని జీఆర్పీ పోలీసులు ఆదివారం గుర్తించారు. చేతిపై పచ్చబొట్టు, నోటిలో నుంచి నురగ రావడం గుర్తించారు. వద్దురాలు వివరాలు తెలియలేదని, ఆచూకీ తెలిసిన వారు జీఆర్పీ పోలీసులను 9849234990 నంబరులో సంప్రదించాలని ఇన్‌చార్జ్ ఎస్ఐ రమేశ్ బాబు కోరారు.

# రేషన్ బియ్యం పట్టివేత

**తెనాలి, మేజర్ న్యూస్ :**అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని పాండురంగపేటలోని ఓ అప్పడాల కంపెనీలో రేషన్ బియ్యం నిల్వ చేశారన్న సమాచారంతో త్రీ టౌన్ పోలీసులు ఆదివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఏడు క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని  కేసు నమోదు చేశారు.

# ఇసుక ట్రాక్టర్లు సీజ్

**తెనాలి, మేజర్ న్యూస్ :**ఎటువంటి బిల్లులు లేకుండ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పోలీసులు ఆదివారం సీజ్ చేశారు. బాపట్ల జిల్లా కొల్లురు మండలం నుండి రెండు ట్రాక్టర్లు ఇసుకను ఎటువంటి బిల్లులు లేకుండ తరలిస్తున్నాయి. తెనాలి మండలం పెదరావూరు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న రూరల్ ఎస్ఐ కె. ఆనంద్ డ్రైవర్లను బిల్లులు అడుగగా చూపకపోవడంతో సీజ్ చేసి కేసులు నమోదు చేశారు.